విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి నెం. 5
శనివారం 15, మార్చి, 2025



విశాఖ లో ఐపీఎల్ సందడి ప్రారంభం..

విశాలాంధ్ర-పీఎం పాలెం : విశాఖలో ఐపిఎల్ సందడి నెలకొంది. క్రికెట్ పండగ మొదలు పెట్టారు. ఇక్కడి క్రీడాభిమానులు ఐపిఎల్ కోసం ఎదురుచూస్తున్నారు. క్రీడా సంబరం మొదలైంది. ఈ నెల 24న ఢిల్లీ-లక్నో మధ్య జరగాల్సిన మ్యాచ్ టికెట్లు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి జిల్లా యాప్ లో విక్రయాలు ప్రారంభించారు. ఈ సీజన్లో విశాఖను తన సెకండ్ హోమ్ గ్రౌండ్ గా ఢిల్లీ టీం ఎంచుకుంది. తొలి మ్యాచ్ విశాఖలో ఆడనున్న ఢిల్లీ జట్టు కు ఏసీఏ నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

విశాఖలో కల్చరల్ సెంటర్, ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు కృషి

- మన్యం ధీరుడు వేడుకల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

- నేటి నుండి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్

విశాలాంధ్ర-విశాఖ: విశాఖలో కల్చరల్ సెంటర్, ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు కృషి చేస్తానని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ గాయకుడు ఆర్.వి.వి. సత్యనారాయణ నటించి, నిర్మించిన 'మన్యం ధీరుడు అల్లూరి సీతారామరాజు ' సినిమా 15 నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన్యం ధీరుడు సినిమా అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుండడం పట్ల నిర్మాత ఆర్.వి.వి.ని అభినందించారు. సినిమా మంచి దేశభక్తి పాటలు ఉన్నాయని, మంచి సాంకేతిక విలువలతో సినిమా నిర్మించారని, విజువల్ ఎఫెక్ట్స్ బావున్నాయని అన్నారు. గాంధీజీ కాలనీలో కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం స్థలం కేటాయించిందని, గత వైసీపీ ప్రభుత్వం దాన్ని పట్టించుకోలేదని అన్నారు. నిర్మాత, హీరో ఆర్వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ సినిమా కోసం కత్తి యుద్ధం, విలువిద్యలో శిక్షణ తీసుకున్నానని తెలిపారు. పాడేరు, హిమాచల్ప్రదేశ్, కశ్మీర్ వంటి ప్రదేశాలలో చిత్రీకరణ జరిపామన్నారు. సినిమాలోని పాటలు మంచి ప్రాచుర్యం పొందాయన్నారు. సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ జీఎస్ఎన్ రాజు, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వివి రమణమూర్తి, జీఎల్ఎన్ రాజు, కార్పొరేటర్ పీవీ నరసింహం, దర్శకుడు యాదవ్ కుమార్, ఎస్ కె ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ అధినేత, నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ సినిమాకి మంచి ఆదరణ లభించిందని అన్నారు. ఈ సినిమాకి నరేష్ దెక్కల దర్శకత్వం వహించారు. చిత్రానికి పవన్కుమార్ సంగీతం ఇచ్చారన్నారు. చిత్రం యూనిట్ సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ కు శంఖుస్థాపన

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభ నగర్ 40 ఫీట్ రోడ్లో శుక్రవారం తెలుగుదేశం జనసేన నాయకుల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ ఉపాధ్య క్షులు నందవరపు సోములు, 92 వార్డ్ సెక్రటరీ కంపర ఆనంద్ ,యూనిట్ ఇంచార్జి సాలాపు పైడి రాజు గారు,వార్డు మహిళా అధ్యక్షురాలు చింతాడ పద్మావతి, గొల్లవిల్లి శ్రీనివాస్,ఇల్లపు తాతబాబు,కాకి అప్పారావు,బల్ల రామానాయుడు, బుదిరెడ్లఅప్పలరాజు, రాజుగారు, రుద్రరాజు నారాయణరాజు, చింతాడ వాసుదేవరావు, కట్ట పెంటయ్య, మేడిశెట్టి రాము, నాగభూషణ్, గిడుతూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో ఏఈ వెంకటలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో జరిగింది.

వెంకటాద్రిపై ఘనంగా మాఘ పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర-పెందుర్తి: ఉత్తరాంధ్ర తిరుపతి పెందుర్తి వెంకటాద్రిపై మాఘ పౌర్ణమి పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజా చార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి పుట్టినరోజును పురస్కరించుకొని, లక్ష్మి హవనం, సామూహిక శ్రీ సూక్త విధానేన కుంకుమ పూజలు, ప్రసాద వినియోగ కార్యక్రమాలు ఘనంగా జరిపించారు. అలాగే శ్రీనివాసునికి అభిషేకం చేసారు. భారీగా భక్తులు వెంకటాద్రి చేరుకుని పూజలలో పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పంచకర్ల ప్రజా దర్బార్

విశాలాంధ్ర-పెందుర్తి : పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నిర్వహించనున్నారని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజవర్గానికి సంబంధించి పెందుర్తి, సబ్బవరం, పరవాడ, పెదగంట్యాడ మండలాలు, జీవీఎంసీ వార్డుల పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు ఫిర్యాదులు స్వీకరించి సంభందిత అధికారులతో చర్చించి త్వరితగతిన వాటిని పరిష్కరించే లక్ష్యంతో ఈ ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఫిర్యాదు దారులు తప్పనిసరిగా ఆధార్ నంబర్ ,మొబైల్ నంబర్ వినతి పత్రంలో నమోదు చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం సూచించింది. ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరింది.

సామాన్యుడి ప్రశ్నించే గొంతు జనసేన

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: సామాన్యుడి ప్రశ్నించే గొంతుగా జనసేన నిలిచిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పన్నెండేళ్ళు అనేక దుర్మార్గుల మీద పోరాటం చేశామన్నారు. మా నాయకుడు పవన్ కళ్యాణ్ దీక్ష, దక్షతలతో పార్టీని ముందుకు నడిపించారన్నారు. పట్టుదలగా నిలిచి అరాచకపు వైసీపీని ఓడించడమే లక్ష్యంగా కూటమి విజయానికి అహర్నిశలు కృషి చేసారన్నారు. ఆ ఫలితమే 21 కి 21 స్థానాలు ఇచ్చి 100 శాతం సీట్లు సాదించిన్న పార్టీగా నేడు దేశంలో జనసేన నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమానికి ప్రధాన్యతనిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా సహజ వనరులు కాపాడిన పార్టీగా ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. గిరిజన ప్రాంత హక్కులు కోసం పోరాడి వాళ్ళకి మెరుగైన వసతులు కల్పించడం జరిగిందన్నారు.ఒకప్పుడు ప్లీనరీ పెట్టు కుంటే స్థలాలు ఇచ్చిన రైతులు హింసల పాలు చేశారు. ఇప్పుడు రైతులు ఎదురొచ్చి ప్లీనరీ కి 100 ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ రాష్ట్రంలో సమస్య అనేది వస్తే ముందుగా తన గుమ్మం తాకాలి అనే దృక్పథం ఉన్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని తమ ఆదినాయుకుడిని కొనియాడారు. ఈ 9 నెలల్లో మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్లు వేసిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిభిరంలో రక్తదానం చేశారు.

అప్పన్న పెళ్ళికొడుకాయనే..

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామి వారి డోలోత్సవం (బొట్టినడుగు పున్నమి) వేడుక వైభవంగా జరిగింది. సింహగిరీశుని వార్షిక తిరు కల్యాణ మహెూత్సవాల్లో పాల్గుణ పౌర్ణమి సంధర్భంగా తొలి ఉత్సవం డోలోత్సవం. శుక్రవారం స్వామివారికి ఉదయాన్నే ఆరాధనతో మేలు కొలుపి వివిధ పూజా కార్యక్రమాలు, బాలభోగం, మంగళాశాసనం మొదలైన ప్రత్యేక కార్యక్రమాలు జరిపి అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులకు గోవిందరాజుల అవతారంలో ముస్తాబై కొండక్రింద కొలువై ఉన్న అడవివరం గ్రామదేవత, అప్పన్న సోదరి అయిన పైడితల్లమ్మ వారి వద్దకు మంది మార్బలంతో బయలుదేరి వెళ్ళారు. తన సోదరి వద్దకు వెళ్ళి నీకుమార్తెతో వివాహం చేస్తావా చెయ్యవా అని స్వామీ అడుగగా సరే అని అమ్మ వారిని వివాహం నకు ఒప్పించి ముహూర్తం ఖారారు చేశారు. తన సోదరి వివాహం నాకు సమ్మతించగా స్వామీ ఆనందంతో మంది మార్బలంతో ప్రత్యేక పూజలు చేయించుకుని తన అభయహస్తాలతో భక్తులకు రంగులు వెదజల్లు కోవటం పురాతన సంప్రదాయం. భక్తులు తన్మయంతో నారాయణా, గోవిందా పాండురంగా అని కీర్తించారు. అనంతరం భక్తులకు దేవస్థానం వారు ప్రసాదాలు, పానకం పంపిణీ చేశారు. స్వామివారి తరుపున అర్చక స్వాములు డోలోత్సవం (బొట్టి నడుగు పున్నమి) అనే ఉత్సవం చేయటం సంప్రదాయం.

కంప్యుటేషనల్ టెక్నిక్లపై

గీతం సర్టిఫికేట్ కోర్సు

విశాలాంధ్ర-మధురవాద: రసాయనిక మరియు జీవశాస్త్రాలలోని క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు, వృత్తి నిపుణులకు కంప్యుటేషనల్ టెక్నిక్లపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న స్వల్పకాలిక సర్టిఫికేట్ కోర్సు శుక్రవారం ప్రారంభమైంది. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కోర్సును ప్రారంభించారు. పదార్థ విజ్ఞానం, ఔషధాల డిజైనింగ్, పర్యావరణ రసాయన శాస్త్రం వంటివి సమాజానికి ఉపయోగ పడాలంటే ప్రత్యేక దృష్టి అవసరం అన్నారు. సిద్ధాంతాల రూపంలో ఉండే శాస్త్ర విజ్ఞానం ప్రాక్టికల్గా ప్రజాఅవసరాలకు, పరిశ్రమలకు ప్రయోజనం కలిగించేలా విశ్వవిద్యాలయాలలోని మేధావులు కృషి చేయాలన్నారు. రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్. వేణుగోపాల్ మాట్లాడుతూ రసాయన శాస్త్ర పరిశోధనలలో కంప్యుటేషనల్ టెక్నిక్లకు ప్రాధాన్యత ఉందని ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో ప్రయోజనాలు అనేకం అన్నారు. తమ విభాగం అందిస్తున్న సర్టిఫికేట్ కోర్సులో మూల సిద్ధాంతాలతో పాటు అదునాతన గణన పద్ధతులు, సాఫ్ట్వేర్ ఆధారిత అధ్యయనాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. పది రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో క్వాంటమ్ మెకానిక్స్, మాలిక్యూలర్ డైనమిక్స్, కంప్యుటేషనల్ పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్లుగా డాక్టర్ రాహుల్ శుక్ల, డాక్టర్ అనిక్ సేన్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

పోర్లుపాలెం రైతులకు న్యాయం చేయాలి : సీపీఐ

బాధిత రైతులకు మద్దతు

విశాలాంధ్ర-పెందుర్తి: తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పరిహారం చెల్లించకుండా రైల్వే శాఖ, సింహాచలం దేవస్థానం అధికారులు అన్యాయంగా లాగేసుకుంటున్నారంటూ గత కొన్ని రోజులుగా ఆందోళన కొనసాగిస్తున్న పెందుర్తి మండలం పోర్లు పాలెం, చింతల అగ్రహారం, చీమలాపల్లి, వెంకటాపురం గ్రామాల రైతులకు న్యాయం చేయాలని సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వై. రాంబాబు తదితరులు డిమాండ్ చేశారు. నార్త్ సింహాచలం నుంచి పెందుర్తి స్టేషను వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో రైల్వే అధికారులు సర్వే చేసారు. అలాగే పనులు ప్రారంభించడానికి సిద్దపడగా నష్ట పరిహారం ఇవ్వాలంటూ రైతులు ఆందోళన చేపట్టారు. కలెక్టర్ పెందుర్తి రెవెన్యూ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోవడంతో వారు సాగు చేసుకుంటున్న భూములు వద్దే రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. రైతులు పోరాటం గురించి తెలుసుకున్న సిపిఐ నాయకులు ఆర్. శ్రీనివాసరావు, వై. రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శుక్రవారం వారికి మద్దతు తెలిపారు. పోర్లుపాలెంలో రైతుల ఆందోళన శిబిరం వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తర తరాలుగా ఆభూముల్లో పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని కొన్నాళ్ళు శిస్తులు కూడా చెల్లించామని తెలిపారు. ఇప్పుడు రైల్వే అధికారులు నష్టపరిహారం సింహాచలం దేవస్థానంకు చెల్లిస్తామనటం ఎంతవరకు సబబు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమగ్ర విచారణ చేపట్టి న్యాయం

ఐదవ వార్డ్ లో రింగ్ఫోల్ లైట్ల వెలుగులు

వీధిదీపాల సమస్య శాశ్వత పరిష్కారానికై ప్రత్యేక దృష్టి

5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర-పీఎం పాలెం : ఐదవ వార్డ్ లో వీధి దీపాల శాశ్వత పరిష్కారం నకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. శుక్రవారం 5వ వార్డు పరిధి బోరవానిపాలెం అంబేద్కర్ కాలనీ, జేఎన్ఎన్ఎం పీపీ 2కాలనీ, వికలాంగుల కాలనీ, స్వతంత్రనగర్, ఎన్టీఆర్ హుదూద్ కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 5 లక్షల వ్యయం తో మంజూరు అయిన రింగ్ ఫోల్ లైట్లు ను కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ...వార్డ్ లో వీధి లైట్లు సమస్య చాల ఎక్కువుగా ఉందని చాల సార్లు కౌన్సిల్ సమావేశాలలో మరియు జీవీఎంసి కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని,స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు చొరవతో సుమారు ఐదు లక్షల వ్యయం తో మంజూరు అయిన 5 రింగ్ ఫోల్ లైట్లును వార్డులో గల ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించడం జరిగిందని, ఇంకా వార్డ్ లో సుమారు మూడువందల విద్యుత్ స్తంభాలకు క్రొత్త వీధి లైట్లు అమర్చవలసి ఉందని, దశల వారీగా అన్ని విద్యుత్ స్తంభాలకు వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, జీవీఎంసీ ఇన్చార్జి ఎలక్ట్రికల్ ఏఈ గాయత్రి,భీమిలి టిడిపి మహిళ అధ్యక్షురాలు బోయి రమాదేవి, యువత అధ్యక్షులు కొండపూ రాజు, కొత్తల శ్రీనివాసరావు,జోగేశ్వర పాత్రో,బోని నరసింహామూర్తి,ఈశ్వరమ్మ, ప్రసాద్, ఇరోతి అప్పారావు, శ్రీను,రాజా,అప్పారావు, సూర్యనారాయణ, అడ్డూరు అప్పారావు, మహాలక్ష్మి నాయుడు, రవి, పిల్రి అప్పలరాజు,వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ, శ్రీను కాలనీల పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి వార్డు బాట

విశాలాంధ్ర-గోపాలపట్నం : జీవీఎంసీ 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ చేపట్టిన వార్డు బాట కార్యక్రమంలో శుక్రవారం పలు ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు పరిధిలోని లక్ష్మీ నగర్ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా సరైన రోడ్డు కాలువలు లేక ఇబ్బందులు పడుతుండటాన్ని గుర్తించారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక పోవడంతో పనులు జరగలేదని స్థానికులు కార్పొరేటర్ కు విన్నవించారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి ఆ సమస్యలు తీసుకెళ్లి విధులు మంజూరు చేయించారు. జీవీఎంసీ నుండి మంజూరైన 49.65 లక్షల వార్డు అభివృద్ధి నిధులతో కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకట లక్ష్మీ, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సోమేశ్, టిడిపి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడి రాజు ,యలమంచిలి కిశోర్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం , వెంకట లక్ష్మి , జ్యోతి ,శ్రీన పోతల సతీష్ , సన్నీ , రామకృష్ , లత,రమణమ్మ, పలక సత్య వేణి ,యల్లయమ్మ , కృష్ణ వేణి మిశ్రా, రమణ, అప్పారావు, త్రినాథ్, పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర-కొమ్మాది: మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి ఫాల్గుణ మాసం శుక్ల పక్షం పౌర్ణమి (హోళీ పౌర్ణమి) శుక్రవారం సందర్భంగా నిత్య అర్చనలతో పూజా కార్యక్రమాలు ప్రారంబించి ప్రత్యేక కుంకుమార్చనలు, పుష్పార్చనలు మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల మూర్తి శర్మ, హరిచరణ్ లు తదితరులు జరిపించి నీరాజన మంత్రపుష్పం అమ్మవారికి సమర్పించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. పౌర్ణమి శుక్రవారం అమ్మవారి రోజు కావడంతో మహిళాభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు జరిపి అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా పి.యం.పాలెం కారుషెడ్ జంక్షన్ వాస్తవ్యులు జానకి గారి కుమారులు, అప్పలనర్సింహరాజు, ప్రియాంక కుటుంబ సభ్యులు సహకారముతో చక్కెర పొంగలి ప్రసాదంను అమ్మవారికి సమర్పించి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. సాయంత్రం వేళ శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, జలాభిషేకం చేసి ప్రత్యేకంగా అలకరణ చేసి కుంకుమార్చనలు పుష్పార్చనలుచేసి నీరాజనం మంత్రపుష్పం సమర్పించి అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిల్లా మోహన్ శివకృష్ణ, ఉప కోశాధికారి దుక్క వరం, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, బోగవిల్లి రాము, పోతిన శివ, పిల్లా రాజు, కేసనకుర్తి అప్పారావు, గ్రామ పెద్దలు పీస రామారావు, ముఖ్య సభ్యులు డి.అప్పారావు, యస్.శ్రీను, రమేష్ , సతీష్, పి.రాంబాబు మరియు అమ్మవారి సేవకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పలు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొన్న కలెక్టర్

విశాలాంధ్ర-అనందపురం: విశాఖ జిల్లా కలెక్టర్ హరిందీర ప్రసాద్, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నట్లు ఎంపీడీవో జానకి తెలిపారు. గిడిజాల పంచాయతీ దిబ్బడిపాలెంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాటర్ ట్యాంకును ప్రారంభించినట్లు తెలిపారు ఉదయం 9:30 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి మండలంలోని సంబంధిత అధికారులు పాల్గొవాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-అనందపురం: మండలంలో గిడిజాల ఇండస్ట్రియల్ ఫీడర్లైన్ మెయింటెనెన్స్ శనివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ బడునని ఏఈ సురేష్ కుమార్ తెలిపారు .ఈ సందర్భంగా గిడిజాల,ముచ్చర్ల, బాకూరుపాలెం తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర-సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో అవుట్సోర్సింగ్ విధా నం లో ఉద్యోగాలు అనే ప్రకటన వాట్సాప్ /సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం జరుగుతుందని అటువంటి ప్రకటనలు ఇవ్వలేదు. ఈ విషయం దేవస్థానం వారి దృష్టికి వచ్చినందున దేవస్థానంలో ఏవిధమైన ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ప్రకటనలు ఇవ్వలేదని, తప్పుడు ప్రకటనలను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని ఇంచార్జ్ కార్యనిర్వహణ అధికారి కె సుబ్బారావు తెలియజేశారు.

నూకాంబికా అమ్మవారి దేవస్థానం ఈవోగా వెంపలి



విశాలాంధ్ర-విశాఖ సిటీ: అనకాపల్లిలోని శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా సింహాచలం దేవస్థానంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న వెంపలి రాంబాబు నియమితులయ్యారు. శ్రీ కనక మహాలక్ష్మి ఆలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న రాంబాబు ఇటీవల సింహాచలం దేవస్థానంకు బదిలీ అయ్యారు. ఆయనకు సహాయ కమీషనర్ గా పదోన్నతి లభించడంతో అనకాపల్లి దేవస్థానంకు సహాయ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం ఇన్చార్జి ఈఓ గా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత పనిచేస్తున్నారు.

క్లౌడ్ పరిజ్ఞానంతో ఐటి రంగంలో మార్పులు

గీతంలో జె.పి.మోర్గాన్ ఉపాధ్యక్షురాలు బండి తారక

విశాలాంధ్ర-మధురవాద: ఐటి రంగంలో 2006 సంవత్సరం తరువాత క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానం అలాగే అమేజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యుఎస్) గణనీయమైన మార్పులను తీసుకువచ్చాయని ఐటి పరిశ్రమలు సహితం దీనికి సంబంధించిన సర్టిఫికేట్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నాయని జె.పి.మోర్గాన్ ఉపాధ్యక్షురాలు బండి తారక పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సర్వర్ అవసరం లేని విధంగా కంప్యూటింగ్ చేయడానికి, డేటా స్టోరేజ్, నెట్ ఫ్లిక్స్ వంటివి అంతరాయం లేకుండా సేవలు అందించడానికి అమేజాన్ క్లౌడ్ ఫ్రెంట్ వంటివి ఎలా ఉపయోగపడతాయో వివరించారు. అలాగే సైబర్ దాడుల నుంచి డిజిటల్ సమాచారాన్ని ఎలా సంరక్షించుకోవాలో తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎడబ్ల్యుఎస్ కోడ్ పైప్లైన్, కోడ్ డిప్లాయ్, క్లౌడ్ ఫార్మేషన్ వంటివి అధ్యయనం చేయాలని సూచించారు. ప్రస్తుతం ఐటి రంగంలో ఎడబ్ల్యుఎస్ సర్టిఫైడ్ సొల్యూషన్స్ ఆర్కిటెక్ట, సర్టిఫైడ్ క్లౌడ్ ప్రాక్టిషనర్ ఉద్యోగాలకు డిమాండ్ ఉందని తెలిపారు. విద్యార్థులు టిసిఎస్ కోడ్ విటా, గూగుల్ కిక్ స్టార్ట్ వంటి పోటీలలో పాల్గొని నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎడబ్ల్యుఎస్ సంబంధిత స్టిఫికేట్ కోర్సులలో చేయడం ద్వారా ఐటి రంగంలో అవకాశాలును అందుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఎస్ఇ వివిభాగం అధిపతి డాక్టర్ లక్ష్మీశ్వరి, ఎఐ మరియు డేటా స్ట్రక్చర్స్ విభాగం అధిపతి డాక్టర్ కె.నవీన్ కుమార్, క్రార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ కె.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ..

విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అధ్యాపకుల కృషి

గీతం ప్రో-విసి ప్రొఫెసర్ గౌతమరావు

విశాలాంధ్ర-మధురవాద: సాంకేతిక పరిజ్ఞానం గణనీయంగా పెరుగుతున్న కొద్ది దాని ప్రభావం విద్యార్థులపై అధికంగా ఉంటోందని ముఖ్యంగా తరగతి గదిలో అధ్యాపకులు చెప్పే అంశాలను వినాలనే శ్రద్ధ తగ్గుతోందని ఈ నేపధ్యంలో విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో బోధన విధానాలు ఉండాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు పేర్కొన్నారు. గీతం ఫ్యాకల్టీ డవలప్మెంట్ కేంద్రం ఆధ్వర్యంలో "స్టూడెంట్ ఎంగేజ్మెంట్ స్ట్రాటజీస్" అనే అశం పై జరిగిన ఫ్యాకల్టీ డవలప్మెంట్ కార్యక్రమంలో శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తరగతి గదిలో అధునాతన బోధన పరికరాలను ఉపయోగించడం ఎంత ముఖ్యమో విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి సంప్రదాయ పద్ధతిలో మార్గదర్శకం కూడా అంత అవసరం అన్నారు. విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించేలా పరస్పర చర్చలు, సందేహాలను నివృత్తి చేసే విధంగా బోధన జరగాలన్నారు. నేటి తరం విద్యార్థుల మానసిక ప్రవృత్తిని అర్థం చేసుకుని అధ్యాపకులు తరగతి గదిలో వ్యవహరించాలన్నారు. ఫ్యాకల్టీ డవలప్మెంట్ కేంద్రం డైరక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ మాట్లాడుతూ తరగతులకు హాజరు కావాలన్న ఆసక్తి విద్యార్థులలో నిరంతరం కలిగేలా బోధన జరగాలన్నారు. విద్యార్థుల ఆలోచనలను తెలుసుకోవడం వారిని ప్రోత్సహించడం ముఖ్యం అని తెలిపారు. సృజనాత్మక విద్యాబోధన ద్వారా అధ్యాపకులు విద్యార్థులను ఏవిధంగా ఆకట్టుకోవచ్చో ఆయన వివరించారు. కార్యక్రమంలో గీతం స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్ డైరక్టర్ మంజలరావు, తదితరులు పాల్గొన్నారు. ఎఫ్డిపి పూర్తి చేసిన అధ్యాపకులకు సర్టిఫికేట్లు అందజేశారు.